# శ్రీమతితో సినిమాకు




జి.వి. రామచంద్రరాజు

శ్రీనివాసమూర్తి ఆరోజు గట్టి నిర్ణయానికి వచ్చాడు తన బాస్‌కి ఏదో విధంగా నచ్చ చెప్పో మస్కా కొట్టో పెందరాళే యింటికి వెళ్ళాలి తను ఆవిధంగా చెయగలిగితే అది తన సర్వీసులో సాహసమే అవుతుంది ఎప్పటికప్పుడు శ్రీమతి కోరిక వాయిదా వేస్తున్నాడు భార్య తనను అసమర్థుడుగా స్పందన లేనివాడుగ జమకట్టేసింది ఈసారి తనూ ఒక భర్త అని రుజువు చెయాలి

సాయంత్రం నాలుగు గంటలకు బాస్ గదిలోకి వెళ్ళాడు కాని మస్కా కొట్టడానికి ధైర్యం చాలటం లేదు

శ్రీనివాసమూర్తి స్వతహాగా మొగమాటస్తుడు రివెన్యూ డిపార్టుమెంటులో పని చేస్తున్నాడు ఏ డిపార్టుమెంటు కయినా ఆదివారమనో పండుగనో కాస్త రెస్టు తీసుకోవచ్చు కాని యీ డిపార్టుమెంటుకు మాత్రం అన్ని రోజులు ఒక్కలాగే ఉంటాయి దీపావళి రోజున బాణసంచా పేలుడు వెంటనే అక్కడికి పరుగెత్తాలి రిపబ్లిక్ ఉత్సవం రోజున అగ్ని ప్రమాదం ఆదివారం రోజున పె

ఆపీసర్ల క్యాంపులు, మీటింగులు

శ్రీనివాసమూర్తి వాచీ చూచుకొన్నాడు నాలుగు న్నర ధైర్యం చెసుకొని బాస్‌తో చాలా అర్జంటు పని ఉందని చెప్పాడు ఎప్పుడూ పర్మిషన్ అడగనివాడు అడిగాడు బాస్ ఓ కే అన్నాడు పర్వాలేదు మొదటి మెట్టులో విజయం సాదించా ననుకున్నాడు శ్రీనివాసమూర్తి

ఐదు గంటలకు యిల్లు చేరుకున్నాడు జయా, జయా , త్వరగా తెమలాలి ఈ రోజు మనం సినీమాకు వెడుతున్నాం ఎంతో హుందాగా, గర్వంగా సినీపోజులో అన్నాడు

జయకు ఏమాత్రం నమ్మకంలేదు నిజంగా బయలుదేరినా ఆవేళకు ఆఫీసుకు రమ్మని ఏదో కబురు వస్తుంది

బర్తతో కలిసి సినీమాకు వెళ్లాలని జయ తీరని కోరిక ఏ ఆదివారమైనా పండుగ రోజునైనా భర్తను సినీమాకు తీసుకెళ్లమంటే 'రష్'గా వుంటుంది టిక్కట్లు దొరకవు అంటాడు ఇక మిగతా రోజుల్లో తను అడగ నక్కరలేదు అతను చెప్ప నక్కరలేదు ఒకసారి సినీమాల గురించి లెక్చరు కూడ యిచ్చాడు

సినీమాల వల్ల దేశానికి ఎంతో అనర్థం జరుగుతోంది ప్రజల ఆర్థిక పరిస్థితి దెబ్బ తింటోంది తినడానికి తిండి లేకపోయినా - ముఖ్యంగా రోజూ కూలి చేసుకొనేవాడు- సినీమా చూడకుండా ఉండలేక పోతున్నాడు అందులోని అర్థనగ్న వస్త్రధారణ, క్లబ్ డాన్సులు, బూతు మాటలు పాటలు, రేప్ సీన్లు, దోపిడీలు, హత్యలు వాళ్లను బాగా ఆకర్షిస్తున్నాయి సినీమా ప్రొడ్యూసర్లు వీరి బలహీనతను కనిపెట్టి అటువంటి సన్నివేశాలను పుష్కలంగా గుప్పించి సొమ్ము చేసుకుంటున్నారు మనిషిని చెడు ఆకర్షించి నట్లుగ మంచి ఆకర్షించదు ఈ రోజుల్లో హత్యలు బ్యాంకు దోపిడీలు, మానభంగాలు వగైరా జరగడానికి ముఖ్యంగ సినీమాలు దోహదం చెస్తున్నాయని వేరుగ చెప్ప నవసరంలేదు నా ఉద్దేశంలో సినీమాలను ప్రభుత్వం నిషేదించాలి అందులో కళాలేదు, కళాపోషణలేదు వ్యాపారం మాత్రమే సినీమాలను నిషేధిస్తే ప్రజల ఆర్థిక పరిస్థితి చక్కబడుతుంది స్థితికి మించిన ఆడంబరాలు తగ్గుతాయి" శ్రీనివాసమూర్తికి ఆవేశం పెరుగుతోంది

చాలు, చాలు మీకో నమస్కారం. నన్ను సినీమాకు తీసుకొని వెళ్లక్కరలేదు గాని, సినీమా లను నిషేదించకండి జనం పిచ్చిపట్టి చస్తారు మధ్యనిషెదాన్నయినా భరిస్తారుగాని సినీమాలను రద్దు చేస్తే యింకేమయినా వుందా ఇప్పుడే యుగాంత మవుతుంది "జయకు గతం జ్ఞప్తికి వచ్చింది అట్టివాడు మనసు మార్చుకున్నాడు

పద్మశ్రీలో 'స్వాతి' సినీమా బాగుందని మా ఆఫీసులో వాళ్లు అనుకుంటున్నారు జయ శ్రీనివాసమూర్తి మాటల్లోకి వచ్చింది

అవును 'స్వాతి' సినీమా బాగున్నదని స్నేహితురాలు శారద చెప్పింది · తనూ వెళ్లా లనుకుంటున్నది జయ అప్పుడప్పుడు యిరుగు పొరుగు అమ్మలక్కలతో సినీమాకు వెడుతుంది కాని శ్రీవారితో కలిసి వెడితె ఉండె హాయి. అనుబూతి వాళ్లతో వెడితే ఏముంటుంది అందుకే తన ఆరాటం తపన

అబ్బ! యిన్నాళ్లకు తన తీయని కోరిక తీరనున్నది శ్రీనివాసమూర్తి తను అనుకున్నంత జడుడుకాడు

గబగబా వంట పని పూర్తి చెసింది పిల్లలను చూడమని అత్తగారికి చెప్పింది జయ అనందం చూస్తుంటే శ్రీనివాసమూర్తికి కూడ ఉత్సాహంగానే యుంది ఇన్నాళ్లకు బార్య కోరిక తీర్చ గలుగుతున్నాడు తన సర్వీసులో యిదొక మంచి రోజు మంచి సంఘటన

సినీమా హాలుకు చేరుకున్నారు బయట జనం రద్దీలేదు తన అదృష్టం టిక్కట్లు దొరకవెమోనని భయపడ్డాడు ఇప్పుడు యిబ్బందిలేదు

టిక్కట్లు తీసుకొని లోనికి వెళ్లి కూర్చున్నారు పలచ పలచగా జనం వస్తున్నారు 'స్వాతి' సినీమా విడుదల అయి చాల కాలమయింది గదా, అందుచే రద్దీ లేదనుకున్నాడు సినీమా ప్రారంబమయింది టైటిల్సు వస్తున్నాయి 'గూండాలకు గూండా-15 రీళ్ళు'

ఇదేమిటండీ- ఇంకోటేదో సినీమా చూపిస్తున్నాడు -జయ బర్తతో అంది

అవును-ఇదేమిటి? ఓహో! యింకో సినీమా లోని ప్లాషస్ చూపెడుతున్నాడు- జయతో అన్నాడు శ్రీనివాసమూర్తి తన ఊహాగానాన్ని తనే మెచ్చుకుంటూ ఫైటింగ్సుతో ప్రారంబమయింది సినీమా నాలుగు నిమిషాల తరువాత క్లబ్ డాన్సు-- మరలా ఫైటింగులు-జయ ఉత్సాహ మంతా నీరుకారి పోయింది శ్రీనివాసమూర్తి మనసుకూడా వికలమయింది

'సినీమా మారిపోయిందా. ఏమిటి? టిక్కట్లు కొనే ముందు పోస్టర్లు చూడలేదు ప్రక్కవారిని అడిగాడు తన అనుమానం నిజమయింది స్వాతి సినీమా అంతకు ముందు రోజున మారిపోయింది శ్రీనివాసమూర్తి డీలాపడపోయాడు మనసు పాడైపోయింది తల బరువెక్కింది 'జయ తనను ఏమను కుంటోందో' తల పట్టుకొని కూర్చుంది మాట్లాడటం లేదు

ఇంటర్వేల్‌లో వెళ్లిపోదామని జయ , టీ వచ్చి వేసింది

'మనస్పూర్తిగ తనను సినీమాకు తీసుకొని వెళ్లాలని వుంటె యిటువంటి సినీమా ఎందుకు దొరుకుతుంది ఇది వరలో శ్రీనివాసమూర్తి సినీమా గురించి యిచ్చిన లెక్చరు జ్ఞాపకం వచ్చింది

ఉక్రోషం ముంచుకొచ్చింది

చీ చీ , దేనికయినా అదృష్టముండాలి ఆడదానికి కొన్ని సరదాలు కోరికలు ఉంటాయని యీ మగాళ్లకు ఎప్పటికయినా తెలుస్తుందా? అవును, వాళ్లకేం , హాయిగా తిరిగి వస్తారు కావలసినవి చూస్తారు తేనె పూసిన కత్తులు గట్టిగానే అరిచింది జయ

పాపం, శ్రీనివాసమూర్తి బార్య మనసెరుగని భర్తగానే మిగిలి పోయాడు □

